- నేడు రైతు సంఘాల 'చలో ఢిల్లీ' మార్చ్
- 'ఎక్స్'కు పోటీగా మరో ప్లాట్‌ఫాం 'బ్లూ స్కై'
- 59 వేలమంది ఇండియన్లకు యూఎస్ పౌరసత్వం
- ఎన్డీయేలో చేరనున్నట్టు ప్రకటించిన ఆర్‌ఎల్డీ
- ఈ సారి రాజ్యసభకు కాంగ్రెస్ నేత సోనియా?

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మంగళవారం TUESDAY 13.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 249 ‖ వెల (Price) రూ.6.50

మంగళవారం, సూర్యోదయం: 6-44, సూర్యాస్తమయం: 6-17. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: చవితి పగలు 2-42 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర పగలు 12-35 వరకు. వర్జ్యం: రాత్రి 11-40 నుంచి రాత్రి 1-08 వరకు. రాహుకాలం: పగలు 3-23 నుంచి సాయంత్రం 4-49 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-03 నుంచి ఉదయం 9-49 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-15 నుంచి రాత్రి 12-05 వరకు. అమృతకాలం: ఉదయం 8-15 నుంచి ఉదయం 9-42 వరకు. రవి కుంభ సంక్రమణం.





# నిండు సభలో కాంగ్రెస్ హ్యాండ్సప్

కేఆర్‌ఎంబీపై అర్జెంట్‌గా తీర్మానం

ప్రాజెక్టులను అప్పగించబోమంటూ కేంద్రానికి అసెంబ్లీ ఏకగ్రీవ వినతి

• ఇటు ఒక్కడు...



కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా.. కృష్ణా ప్రాజెక్టులపై వాస్తవాలను వివరిస్తున్న ఇరిగేషన్ శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు



## కేసీఆర్ వ్యూహంతో కాంగ్రెస్ సర్కార్‌కు ముచ్చెమటలు

## బడ్జెట్‌పై చర్చను పక్కనబెట్టి మరీ ప్రాజెక్టులపై తీర్మానం

- నల్లగొండ బీఆర్‌ఎస్ సభతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి
- రాత్రికి రాత్రే శాసనసభ ఎజెండా మార్చేసిన సర్కార్
- గత ప్రభుత్వంపై నెపం వేసేందుకు మంత్రుల యత్నం
- సాధికారికంగా తిప్పికొట్టిన మాజీమంత్రి హరీశ్‌రావు
- జవాబులు చెప్పలేక నీళ్లు నమిలిన రేవంత్ సర్కార్
- రాష్ట్ర శాసనసభలో కేఆర్‌ఎంబీపై వాడీవేడిగా చర్చ
- ప్రభుత్వానికి దీటుగా బీఆర్‌ఎస్ పవర్ పాయింట్
- కాంగ్రెస్ ఆరోపణలకు పక్కా ఆధారాలతో కౌంటర్

• అటు ఎనిమిది మంది



కింది ఫొటో సోమవారంనాటిది. సాగర్‌పై పదేండ్లుగా కనిపించని సీఆర్పీఎఫ్ పోలీసులు ఇప్పుడెందుకు పహారా కాస్తున్నారు? కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించకపోతే.. కేంద్ర బలగాలు ఎందుకున్నాయి?

**ఇది కనిపించే సాక్ష్యం!**

కేంద్రానికి ప్రాజెక్టులను అప్పగించక పోతే.. బడ్జెట్‌పై చర్చను పక్కకునెట్టి మరీ అసెంబ్లీలో చర్చపెట్టి కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించబోమని ఎందుకు తీర్మానం చేయాల్సి వచ్చింది?

**ఇది కనిపించని సాక్ష్యం!**



ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించి, చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు కుడితిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నది రేవంత్ సర్కార్. ప్రాజెక్టుల పరాధీనంపై కేసీఆర్ యుద్ధభేరి మోగించగానే, నల్లగొండలో బీఆర్‌ఎస్ సభ పెట్టగానే ప్రభుత్వానికి దడ మొదలైంది. ఆగమేఘాలపై అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చింది. అంతటితో ఆగకుండా కేఆర్‌ఎంబీపై తాను చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కాళేశ్వరం యాత్ర పెట్టుకున్నది. తప్పుల్ని కప్పిపుచ్చుకునేందుకే.. అధికారులను బీఆర్‌ఎస్ ఏజెంట్లు అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నది. ఇదంతా చేతులు కాలాక ఆకులు పట్టుకుని కాంగ్రెస్ సర్కార్ పడుతున్న ఆపసోపాలకు అద్దంపడుతున్నది.


నీరు పల్లమెరుగు, నిజం దేవుడెరుగు.. 3 కోట్ల తెలంగాణ ప్రజల సాక్షిగా నీళ్లేవో, నిజాలేవో తేలిపోయాయి. కృష్ణాలో నిండా మునిగిన రేవంత్ సర్కారు.. మాజీమంత్రి హరీశ్ వేసిన ప్రశ్నలకు, ఇచ్చిన కౌంటర్లకు నీళ్లు నమలడం తప్ప ఏమీ చేయలేకపోయింది.

హరీశ్ సారథ్యంలో తెలంగాణ జన విజయమిది. ఇన్నాళ్ల తెలంగాణ నష్టాలకు, కష్టాలకు కారణం పాపాలభైరవి కాంగ్రెస్సే అని ఇవ్వాళ సభ సాక్షిగా మరో సారి తేటతెల్లమైంది.

### రేవంత్ హుందాగా ఉండటం నేర్చుకో...

అసెంబ్లీలో మాజీమంత్రి హరీశ్‌రావు మాట్లాడుతుండగా సీఎం రేవంత్‌రెడ్డి పదే పదే ఆయన ప్రసంగానికి అడ్డు తగిలేలా రన్నింగ్ కామెంటరీ చేశారు. అలా నాలుగైదు సార్లు కామెంట్ చేయడంతో సీఎం చేష్టలపై హరీశ్ అసహనం వ్యక్తం చేశారు. 'ముఖ్యమంత్రిగారూ మాట్లాడుతారా? నేను కూర్చోవాలా? ఎందుకు అలా రన్నింగ్ కామెంటరీ చేస్తారు? మీరు సీఎం.. లీడర్ ఆఫ్ ది హౌజ్! ఎందుకలా మాట్లాడుతారు? హుందాగా ఉండటం నేర్చుకోండి' అంటూ హితవు పలికారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించబోమని కాంగ్రెస్ తీర్మానం చేయడం తెలంగాణ ప్రజలు, కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీ సాధించిన విజయమని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కృష్ణా జలాలపై కేసీఆర్ గొంతు విప్పడం వల్లే.. బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండలో సభ పెట్టబోతున్నది కాబట్టే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించలేదని, కానీ కాంగ్రెస్ వచ్చిన రెండు నెలల్లోనే అప్పగించడానికి అవసరమైన అన్ని సంతకాలు పెట్టి వచ్చారని విమర్శించారు. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంత లొల్లి పెట్టినా, అరిచినా ఇది దాగని సత్యమని పేర్కొన్నారు. తీర్మానంలోని రెండు, మూడు అంశాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అనే పదాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్‌ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని స్పష్టం చేశారు.



#### అది అవాస్తవాల పుస్తకం

కాంగ్రెస్ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కృష్ణా జలాలపై తప్పుడు ప్రచారం చేస్తే.. ప్రజలకు, సభకు నిజాలు చెప్పేందుకు తమకు కూడా ప్రజెంటేషన్‌కు అవకాశం ఇవ్వాలని కోరితే ఇవ్వకపోవడం బాధాకరమని హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కృష్ణానది ప్రాజెక్టులపై వాస్తవాలు' పేరుతో ప్రభుత్వం సభ ముందు

› 2వ పేజీలో

### హరీశ్ కౌంటర్ అటాక్

- సభలో ఎంతసేపైనా మాట్లాడుతం.. మీలా ప్రిపేర్ కాకుండా రాలేదు. మొత్తం ప్రిపేర్ అయ్యే వచ్చినం. రాత్రి 12 వరకైనా మేం సిద్ధంగా ఉన్నాం. బట్టలు, సద్ది కూడా తెచ్చుకున్నం.
- బీపీ లేసినట్టు ఉన్నది.. బయటకు పొయ్యి ఓ గోలేసుకొని రా వెంకన్న (కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఉద్దేశించి).
- ఉన్నదంటే ఉలుకెందుకు? ఓపిక పట్టు భట్టన్నా.. నువ్వు ఉప ముఖ్యమంత్రివి కొంచెం ఓపిక తెచ్చుకో.
- రేవంత్‌రెడ్డిలాంటి వ్యక్తి కూడా తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉంటది.
- రేవంత్‌రెడ్డీ.. కొడంగల్ ప్రజలు తరిమితేనే మాల్కాజిగిరికి వచ్చినవా? నువ్వెందుకు వచ్చినవ్? మీరు ఒక వేలు చూపిస్తే.. నాలుగు వేళ్లు మిమ్మల్నే చూపిస్తయ్.
- ఓడలు బండ్లు అవుతయి. బండ్లు ఓడలవుతయి. గతంలో నల్లగొండలో 12 సీట్లకు గానూ కాంగ్రెస్‌కు ఉన్నవి సున్నా. మరువొద్దు.

## చలో నల్లగొండ

### తెలంగాణ కోసం మరో జలసాధన ఉద్యమం

### నేడు జనం చెంతకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

- మర్రిగూడ బైపాస్‌లో భారీ బహిరంగ సభ
- కృష్ణా ప్రాజెక్టుల కోసం రైతన్న పోరుబాట
- కేఆర్‌ఎంబీకి అప్పగింతపై కదన శంఖారావం
- పెద్దఎత్తున తరలివచ్చేందుకు జనం సన్నద్ధం

కృష్ణా జలాల్లో న్యాయమైన హక్కులను కాపాడేందుకు బీఆర్‌ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు మరోసారి సమరశంఖం పూరిస్తున్నారు. కృష్ణా నది ప్రాజెక్టులను కేఆర్‌ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ తలపెట్టిన చలో నల్లగొండ బహిరంగ సభకు స్వయంగా హాజరై ఆయన తన సందేశం వినిపించనున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న ఈ బహిరంగసభకు దాదాపు రెండు లక్షల మంది ప్రజలు తరలివస్తారన్న అంచనాలున్నాయి.

హైదరాబాద్/నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి12 (నమస్తే తెలంగాణ):నల్లగొండ పట్టణ శివారులో నార్కట్‌పల్లి-అద్దంకి హైవేకు అనుకుని మర్రిగూడ బైపాస్‌లో విశాలమైన స్థలంలో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ సభకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు భారీగా తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో 300 మంది కూర్చునేలా విశాలమైన వేదికను నిర్మించారు. దాని పక్కనే కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా మరో వేదికను సిద్ధంచేశారు. వేదికకు ఎదురుగా వీఐపీ, మీడియా గ్యాలరీలను నిర్మించారు. వాటి వెనుక ప్రజలు కూర్చునేలా ప్రత్యేకంగా పలు గ్యాలరీలను ఏర్పాటుచేశారు. కేసీఆర్ హెలికాప్టర్‌లో వస్తే ఇబ్బంది లేకుండా సభా ప్రాంగణం పక్కనే హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. నల్లగొండతోపాటు ఇతర జిల్లాల నుంచి కూడా ప్రజలు తరలిరానుండటంతో సభా ప్రాంగణానికి నలువైపులా జనం చేరుకునేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాహనాల పార్కింగ్ కోసం అన్ని వైపులా ప్రత్యేక స్థలాలను సిద్ధం చేశారు. మరోవైపు సభకు పోలీసు శాఖ 500 మంది సిబ్బందితో బందోబస్తు చేపడుతున్నది. సభా ఏర్పాట్లను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలతో › 6వ పేజీలో

### ఈఎన్సీ మురళీధర్‌రావు రాజీనామా ఆమోదం

› 5

## సభ నుంచి మేడిగడ్డకు

- అసెంబ్లీ వాయిదా వేసి కాళేశ్వర యాత్ర
- నేడు 15 నిమిషాలపాటే శాసనసభ
- 14, 15న సభ కొనసాగించే అవకాశం?

› 5

75 రోజులు..

### ముగ్గురు పోలీస్ కమిషనర్లు!

- అస్తవ్యస్తంగా బదిలీలు..
- పోస్టింగులకు ప్రాతిపదిక ఏమిటి?
- పైరవీనా.. సమర్థతా?
- తాజాగా మరో 12 మంది ఐపీఎస్‌ల బదిలీ › 12






• అసెంబ్లీలో జనరేటర్




కేఆర్‌ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై రాష్ట్ర ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేపట్టనున్న నేపథ్యంలో సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో కనిపించిన జనరేటర్ వాహనం.

ఉద్యోగ వయోపరిమితి

### రెండేండ్లు పెంపు

- 44 నుంచి 46కు మార్చుతూ
- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు › 5

### పలు శాఖల్లో బదిలీల జాతర

- పీఆర్, ఎక్సైజ్, పోలీస్ శాఖల్లో భారీగా బదిలీలు
- 110మంది డీఎస్పీలు, 39మంది ఏఎస్పీలకూ..
- మరో నలుగురు ఐఏఎస్‌లకు స్థానచలనం › 12

### అకౌంట్ ఆఫీసర్ తుది కీ

- విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ
- మైనింగ్ ఉద్యోగాల 'కీ' కూడా.. › 5

### నేడు జేఈఈ ఫలితాలు!

- మెయిన్-1 ఫైనల్ కీ విడుదల
- ఆరు ప్రశ్నలు తొలగించిన ఎన్టీయే › 5

## మరో ఆటోడ్రైవర్ ఆత్మహత్య



- గిరాకీ లేక ఆటో కిస్తీలు కట్టలేక అవస్థలు
- ఆటోను గుంజుకుపోయిన ఫైనాన్స్ సంస్థ
- మూడురోజుల క్రితం ఉరేసుకొని ఆత్మహత్య
- జగిత్యాల జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి

కొడిమ్యాల, ఫిబ్రవరి 12: రాష్ట్రంలో ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ సర్కారు తెచ్చిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఆటో డ్రైవర్ల ఉసురుతీస్తున్నది. కిస్తీలు కట్టకపోవడంతో ఫైనాన్స్ నిర్వాహకులు ఆటోను తీసుకెళ్లడంతో మనస్తాపం చెందిన ఓ డ్రైవర్ ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలికొండలో మూడు రోజుల క్రితం జరిగిన ఈ విషాద ఘటన సోమవారం వెలుగుచూసింది. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లా రామడుగుకు చెందిన బత్తిని మదన్ (37) స్థానికంగా ఆటో నడుపుతుండగా, భార్య కూలి పనులకు వెళ్లేది. రెండేండ్ల కిందట బతుకు దెరువు కోసం › 8 వ పేజీలో



### దౌత్య విజయం

- ఖతార్‌తో ఫలించిన భారత్ చర్చలు
- మాజీ నేవీ అధికారుల విడుదల
- గూఢచర్యం కేసు నుంచి విముక్తి
- ఎనిమిది మంది జైలు శిక్ష రద్దు
- స్వదేశానికి చేరుకున్న ఏడుగురు
- రేపు ఖతార్ పర్యటనకు ప్రధాని › 7

మహారాష్ట్రలో

### కాంగ్రెస్‌కు షాక్

- ఎమ్మెల్యే పదవికి, పార్టీ సభ్యత్వానికీ మాజీ సీఎం అశోక్ చవాన్ రాజీనామా
- ఎన్నికల ముంగిట పార్టీకి ఎదురుదెబ్బ
- ఇప్పటికే పార్టీని వీడిన మిలింద్ దేవ్‌రా, బాబా సిద్దిఖీ › 7